## మైనార్టీ నాయకులకు మస్జిద్-ఎ-మొహమ్మదియా కమిటీ ఘన సన్మానం

శ్రీకాళహస్తి , పెన్ పవర్, జనవరి ,30 :
శ్రీకాళహస్తి పట్టణంలో మైనార్టీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకులను మస్జిద్-ఎ-మొహమ్మదియా సొసైటీ కమిటీ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ షేక్ ఖాదర్ బాషా, టౌన్ మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ కరీం, మార్కెట్ డైరెక్టర్ షేక్ మొహమ్మద్ రఫీ పాల్గొని సత్కారం స్వీకరించారు. మైనార్టీ వర్గాల సంక్షేమానికి వారి సేవలు మరింత కొనసాగాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.



పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।

# క్రమశిక్షణకు మారుపేరు విపిఆర్ విద్య పాఠశాల

-వైభవంగా పాఠశాల 10వ వార్షికోత్సవం విపిఆర్ ఆర్ విద్య అంటే మాకు ఎంతో ప్రాణం

-ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించి మంచి పేరు తేవాలి - నైతిక విలువలతో జీవితాలను దిద్దుకోవాలి

- చదువుతోపాటు ఇతర అంశాలపై కూడా పట్టు సాధించాలి -ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ



నెల్లూరు పెన్ పవర్ జనవరి 30
క్రమశిక్షణకు మారుపేరుగా విపిఆర్ విద్య పాఠశాల నిలుస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, విపిఆర్ ఫౌండేషన్ అధినేత వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, ఫౌండేషన్ ఛైర్పర్సన్ శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు అన్నారు. కనుపర్తిపాడు లో ఉన్న విపిఆర్ విద్యా పాఠశాల పదవ వార్షికోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు విపిఆర్ దంపతులు బహుమతులు అందజేశారు.
ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విపిఆర్ విద్యా పాఠశాల పదవ వార్షికోత్సవంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. ఇక్కడ ఉన్న విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయిలో రాణించాలని చెప్పారు. చదవడంతోపాటు లోకజ్ఞానం అలవర్చుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి ఉన్నత స్థాయిలో ప్రతి ఒక్కరిని చూడాలని ఆయన ఆకాంక్షించారు. ఇక్కడికి వస్తే ఒక



రకమైన పాజిటివ్ వైబ్రేషన్స్ ఉంటాయని ఆయన చెప్పారు. విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.
ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ విపిఆర్ విద్య అంటే తమకు ఎంతో ప్రాణమని , దేవాలయంతో సమానం అన్నారు. ఇక్కడ చదివిన ఎంతోమంది మంచి స్థానాల్లో ఉండటం తమకు గర్వకారణం అన్నారు ఇక్కడ చదివే పిల్లలు క్రమశిక్షణకు మారుపేరుగా నిలవాలని చెప్పారు రిషి వ్యాలీ స్కూల్లో చదివే గొప్ప స్థాయిలో ఉన్నారని ఇక్కడ ఉన్న పిల్లలు కూడా క్రమశిక్షణ అలవాచుకుని మంచి స్థాయికి రావాలన్నారు



పిల్లలు తల్లిదండ్రులు ఆశలను నెరవేర్చాలని ఎదగాలని నహితంగా విలువలతో కూడిన జీవితాన్ని అందుకోవాలని అన్నారు పిల్లల చదువులపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టిసారి ఇస్తే అని అంతా మెరుగైన ఫలితాలు వస్తాయని చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు టిడిపి నాయకులు కేతిరెడ్డి వినోద్ రెడ్డి గుడి హరి రెడ్డి అద్యాపకేతర సిబ్బంది విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు

## జంగాలపల్లి లో ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవం...

### గుర్రపు తోట,పాలచ్చురు రోడ్డుకు మహర్దశ

పెళ్లకూరు, పెన్ పవర్, జనవరి 30
తిరుపతి జిల్లా పెళ్లకూరు మండల పరిధిలోని పాలచ్చురు పంచాయతీ జంగాలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబడిన ప్రాథమిక పాఠశాల అంచనా 13.05 లక్షలు విలువ గల భవన ప్రారంభోత్సవంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల.విజయ శ్రీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ రథమును పెళ్లకూరు మండలంలో మొదటిసారిగా ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ పొడి చెత్త(ప్లాస్టిక్) అంచనా విలువ వేసి దానికి తగ్గ కుటుంబ నిత్యవసర సరుకులు ఇవ్వబడుతుందని మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అలాగే చెత్త వల్ల కాలుష్య నివారణ అరికట్టడమే కాకుండా కుటుంబానికి తగ్గ నిత్యవసర సరుకులు ఇవ్వబడుతుందని తెలియజేసారు. నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ప్రజలకు అన్ని విధాలు అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ సమస్య వచ్చినా ఎవరి సిఫారసు లేకుండా కలవచ్చని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వం లో ఆ పార్టీకి వారికి మాత్రమే ప్రాధాన్యత కల్పించి పనులు చేశారని, అలా కాకుండా ఈ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఈ విధాల అందుబాటులో ఉండి వారి పనులను సమకూరుస్తామని ఎలాంటి సమస్య వచ్చినా అందుబాటులో ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రాబోయే పంచాయతీ, జడ్పిటిసి ఎన్నికలలో అన్నివేళలా నియోజకవర్గ, మండల ప్రజలు విజయానికి తోడ్పడుతారని ఆశిస్తున్నానని ధీమా వ్యక్తం చేశారు. అలాగే గుర్రపు తోట నుండి పాలచ్చురు రోడ్డు వరకు సుమారు రెండు కోట్ల 50 లక్షలతో రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పెన్షన్ ఇస్తున్నామని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్ని విధాల రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని మనము సహకరించాలని చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ, ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు నెలవల. సుబ్రహ్మణ్యం, టిడిపి మండల అధ్యక్షుడు సంచి. కృష్ణయ్య, తహసీల్దార్.



సిహెచ్.హరికృష్ణ, ఎంపీడీవో. ప్రమీల రాణి, చిల్లకూరు వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు కేవీ.నాయుడు, సిద్దుల నాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కన్నలి.వాసు,పెళ్లకూరు. భాస్కర్ అక్కర పాక మాధవరెడ్డి, మల్లు ప్రసాద్, రమేష్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, కురుమేటి.ఉదయ్ కుమార్, పరుశురాం, ఎం. చంద్ర, గుంటి పూడి రమణయ్య, ప్రసాద్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, కోటా. రమేష్, సురేష్, జనసేన సీనియర్ నాయకులు తాళారెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలు అరెస్ట్.

### శ్రీవారి భక్తులు రద్దీగా ఉండే ప్రాంతాలే టార్గెట్.



తిరుమల,పెన్ పవర్, జనవరి 30.
తిరుమలలో శ్రీవారి భక్తుల నుండి నగదు కాజేసే ఇరువురు అంతర్రాష్ట్ర దొంగలను తిరుమల టూ టౌన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. మీ వారి భక్తుల నుండి కాజేసిన ఓ సెల్ ఫోన్ తో పాటు 45 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. శ్రీవారి భక్తులు రద్దీగా ఉండే ప్రాంతాలలోనే కలియ తిరుగుతూ వారి వద్ద కాజేస్తున్నట్లు పట్టుబడ్డ నిందితులు పోలీసులు విచారణలో వెల్లడించారు. పట్టుబడ్డ నిందితులు తెలంగాణ రాష్ట్రం జనగామ కు చెందిన కొండా బాలకృష్ణ, అదే రాష్ట్రం హనుమకొండ కు చెందిన మంగా నవీన్ గా గుర్తించారు పోలీసులు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన భక్తుల వద్ద, తెలంగాణ రాష్ట్రానికి చెందిన భక్తుల వద్ద చోరీ చేసినట్లు తెలిపారు. కార్ పార్కింగ్ ల వద్ద పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించడంతో వెలుగులోకి వచ్చిందని తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు తిరుమల టూ టౌన్ పోలీసులు తెలియజేశారు.

## తిరుపతిలో ఆర్టీఐ చట్టం అమలు, పోలీస్, రెజిస్టార్ కార్యాలయాల్లో పారదర్శక సేవలు

తిరుపతి , పెన్ పవర్ ,జనవరి,30 :



ఫోరం ఫర్ ఆర్టీఐ నేతలు జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్, మట్టా ప్రసాద్, కుప్పాల అజయ్ ప్రసన్న కుమార్ నాయకత్వంలో తిరుపతి అర్బన్ ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, అడిషనల్ ఎస్పీ, సైబర్ క్రైమ్ అధికారులు, జిల్లా రిజిస్ట్రార్‌ను కలిశారు.ఈ సమావేశంలో కొత్త సంవత్సరానికి సంబంధించిన ఆర్టీఐ క్యాలెండర్‌ను అందజేయగా, ప్రజలకు పోలీస్ స్టేషన్లు, రెజిస్టార్ కార్యాలయాల ద్వారా సమాచారం అందించడంలో పారదర్శకంగా సేవలు అందించమని సూచించారు. కోర్టు ఫీజు స్టాంపులు ప్రధాన కౌంటర్లలో అందుబాటులో ఉంచాలని, ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి ఫోటోలు కూడా రిజిస్టార్ ఛాంబర్‌లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఎఫ్ఆర్టీఐ నేతలు పోలీస్, రెజిస్టార్ అధికారుల సేవలను ప్రశంసించారు.

## ప్రముఖ సాహితీవేత్త ఆచార్య చందు సుబ్బారావు మృతి

### -నివాళి అర్పించిన రచయితలు,కవులు



పలమనేరు,పెన్ పవర్,జనవరి 30,
ప్రముఖ సాహితీవేత్త, విమర్శకులు,కవి చందు సుబ్బారావు (విశాఖపట్నం) ఆకస్మిక మరణం పట్ల పలమనేరు రచయితల సంఘం,తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి,తెలకోవెల నిర్వాహకులు ఆర్.మాధవ్,పలమనేరు బాలాజి,పి. తులసినాథం నాయుడు,పుష్ప, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, రచయితలు డాక్టర్ మల్లిచెట్ల దేవేంద్ర, దోర్నాదుల సిద్ధార్థ , గండికోట వారిజ, చంద్రశేఖరయ్య తదితరులు సంతాపాన్ని తెలియజేశారు.ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రొఫెసరుగా, మార్క్సిస్టు రచయిత గా భూభౌతిక శాస్త్రవేత్తగా అభ్యుదయ రచయితల సంఘంలో క్రియాశీలక సభ్యులుగా ఆయన స్త్రీవాద, రాజకీయ మరియు శాస్త్రీయ అంశాలపై అనేక పుస్తకాలు రచించారు.ఆయన మే 18,1946న ఆంధ్రప్రదేశ్‌లోని చదలవాడలో జన్మించారు.తాపీ ధర్మారావు అవార్డు, కొండేపూడి సాహితీ సత్కారం పొందారు.ఆయన మృతి తెలుగు సాహిత్య రంగానికి తీరని లోటని రచయితలు పేర్కొన్నారు.



## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు ఎంజీఎం స్కూల్‌లో అవగాహన కార్యక్రమం

శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,జనవరి ,30 :
శ్రీకాళహస్తిలోని ఎంజీఎం స్కూల్‌లో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీ దామోదర నాయుడు మాట్లాడుతూ, విద్యార్థులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని, ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించడం అనివార్యమని సూచించారు. రహదారి భద్రతపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.
అనంతరం జాతీయ రహదారి భద్రత అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలైన ఎంజీఎం స్కూల్ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేసి అభినందించారు.
ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ, రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలను ఎంజీఎం స్కూల్ నుంచే ప్రారంభిస్తున్నామని తెలిపారు.
ప్రతి విద్యార్థి హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమాలు పాటించేలా అవగాహన కల్పించడంతో పాటు, తల్లిదండ్రులు కూడా పిల్లలను ట్రాఫిక్ నియమాలు పాటించేలా ప్రోత్సహించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీ దామోదర నాయుడు, ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్, ఎంజీఎం స్కూల్ హెడ్మాస్టర్ మునిరత్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సమావేశాన్ని బాయ్కాట్ చేసిన వైసీపీ కౌన్సిలర్ తో ప్రత్యేక సమావేశం జరిపిన ఛైర్మన్

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జనవరి 30.బుచ్చి కౌన్సిల్ సమావేశంలో గందరగోళం పాలకపక్షం ప్రతిపక్షంతో కలిసి బాయ్కాట్ శుక్రవారం జరిగిన బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ సమావేశంలో విపక్షాల డిమాండ్లకు మద్దతుగా సపక్షంలోని వారు కూడా గొంతు కలపడంతో సభ రసా బస్సు గా మారింది ఈ సమావేశంలో బడ్జెట్ ప్రతిపాదనపై మొదటగా చర్చను ప్రారంభించారు అయితే వైసిపి కౌన్సిలర్లు మొదట గత 2024 25వ సంవత్సరానికి సంబంధించి ఆమోదించిన బిల్లులు స్థానంలో ఓచర్లపై డబ్బు మాయం చేశారంటూ ఆరోపణలకు దిగారు దీనిపై తక్షణం మున్సిపల్ అధికారులు సమాధానం చెప్పాలని పట్టుబట్టారు దీంతో మున్సిపల్ కమిషనర్ అప్పుడు తాను అధికారంలో లేనని అధికారంలో ఉన్నవారు చేసిన పనులకు తాము ఎలా బాధ్యత వహిస్తామని సమాధానం ఇచ్చారు దీంతో తాము సభ నుంచి బైకాట్ చేస్తున్నామని వైసిపి కౌన్సిలర్లు వెళ్లిపోయారు . దీంతో స్వపక్షంలోని కౌన్సిలర్లు కూడా పలు సమస్యలపై అధికారులతో విభేదించి వారు సైతం బయటకు వెళ్లిపోవడం జరిగింది దీంతో మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి వైసిపి కౌన్సిలర్లను ప్రత్యేకంగా పిలుచుకొని వారితో సంప్రదింపుల అనంతరం తిరిగి బడ్జెట్ సమావేశాన్ని అనంతరం సాధారణ సమావేశాన్ని ముగింపు చేశారు ఈ సమావేశాల్లో పట్టణంలోని కూరగాయల మార్కెట్ ముంబై రోడ్డు ఫ్లెక్సీలు ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చి చర్చలు సాగితాయి.



# వైసీపీ నాయకులారా జగన్మోహన్ రెడ్డి హిందువని చెప్పగలరా ?

## -వెంకటేశ్వర స్వామికి అన్యాయం చేస్తే పుట్టగతులుండవ్







పలమనేరు,పెన్ పవర్, జనవరి 30,వైసీపీ నాయకులారా జగన్మోహన్ రెడ్డి హిందువని చెప్పగలరా? అని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి సూటిగా ప్రశ్నించారు.వెంకటేశ్వర స్వామికి అన్యాయం చేస్తే వారికి పుట్టగతులుండవని ,అటువంటి ఆయనకు అత్యంత ప్రీతికరమైన లడ్డూ ప్రసాదంలో ఉపయోగించే నెయ్యిని అప్పటి వైసీపీ ప్రభుత్వ పాలనలో అపవిత్రం చేశారని,ఆవు లేదు..పాలు లేదు... నెయ్యి ఎలా వచ్చింది స్వామి అంటూ ఆయన వైసీపీ నేతలపై వ్యంగాస్త్రాలను సంధించారు.టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారం అంశంపై మహాపాపం నిజం పేరిట ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పలమనేరులో కూటమి నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని టవర్ క్లాక్ సర్కిల్ నుంచి తిరుపతి గంగమ్మ గుడి మీదుగా స్థానిక కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయం వరకు భారీర్యాలీ చేశారు. అనంతరం ఆలయంలో శుద్ధి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదనంతరం ఆలయం వెలుపల మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడారు... ప్రపంచంలోనే అత్యధిక మంది నమ్మే దైవం కలియుగ వెంకటేశ్వర స్వామి అని ఆయనకు సమర్పించే పవిత్రమైన నెయ్యితో చేసిన లడ్డును ఎంతో విలువైనది కావడంతో ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిందన్నారు. అటువంటి మహా ప్రసాదానికి వైకాపా ప్రభుత్వ హయాంలో మహాపచారం జరిగిందని అన్నారు. గతంలో తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తిరుపతి స్వామి వారి లడ్డు వ్యవహారంలో కల్తీ జరుగుతోందని అనుమానం వ్యక్తం చేసామని,ఆనాడు తాము చెప్పినట్లుగానే నేడు సుప్రీంకోర్టు ఆధ్వర్యంలోని సిట్ దర్యాప్తు సంస్థ నిగ్గు తేల్చిందన్నారు. అప్పటి టీటీడీ పాలకవర్గం నిబంధనలకు పాతర వేసి పాల సేకరణే చేపట్టని డొల్ల సంస్థకు నెయ్యి సరఫరా అనుమతులు ఇచ్చారన్నారు.పాల సేకరణ చేయని డైరీలు నెయ్యి ఎలా సరఫరా చేసాయో అర్థం కావడం లేదని,భగవంతుడికి జరిగిన అపచారంపై విచారణ వ్యక్తం చేయకపోగా వైకాపా నేతలు నోటికొచ్చిందల్లా మాట్లాడుతుండడాన్ని బట్టి చూస్తే భగవంతుడిపై,అలాగే హిందూధర్మంపై వారికున్న చిత్తశుద్ధి అర్థమవుతుందని అన్నారు.కల్తీ నెయ్యి కాదని వాదించే వైవి సుబ్బారెడ్డి ఆయన పీఏ ఖాతాలోకి అ సంస్థల నుంచి కోట్ల రూపాయలు ఎలా వచ్చాయో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇక వ్యవహారంపై విమర్శలు చేసే వైకాపా నేతలు జగన్ అసలు హిందువని ధైర్యంగా చెప్పగలరా అని సవాల్ విసిరారు.గత ప్రభుత్వంలో అన్ని రకాల కల్తీలతో కోట్లు దోచుకున్నారని,అయితే భగవంతుని వద్ద కూడా దోచుకోవడం అత్యంత బాధాకరమన్నారు. వెంకటేశ్వర స్వామికి ఎవరైనా అన్యాయం చేస్తే వారికి పుట్టగతులు ఉండవని గుర్తించాలని పేర్కొన్నారు.ఇప్పటికైనా దేవునిపై భక్తి ఉంటే జరిగిన అపచారానికి ప్రజలకు క్షమాపణ చెప్పి చేసిన తప్పులు ఒప్పుకుంటే ఆ దేవుడు క్షమిస్తాడన్నారు. ఇకనైనా హిందువుల మనోభావాలను దెబ్బతీసే పనులు చేయొద్దని హితవు పలికారు.ఈ నిరసన కార్యక్రమంలో పలమనేరు బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ,పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న,సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,విజయ్ భాస్కర్ రెడ్డి,సుబ్రహ్మణ్యం గౌడ్,గిరి,ఖాజా, నాగరాజు,కృష్ణమూర్తి గౌడ్,రూపేష్,పార్టీ మండల అధ్యక్షులు కిషోర్ గౌడ,రాంబాబు, సోమశేఖర్ గౌడు,కుట్టి, నాగరాజు రెడ్డి,ఆనంద, బీజేపీ నాయకులు శరవణ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టిడిపి రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆదేశాల సహకారంతో ...



నెల్లూరు పెన్ పవర్ జనవరి 30.
నెల్లూరు రూరల్ నియోజకవర్గం 33వ డివిజన్ నందు స్థానికుల అభ్యర్థన మేరకు దోమలు ఎక్కువగా ఉండటం వల్ల...ఈరోజు 33వ డివిజన్ నందు డివిజన్ టిడిపి అధ్యక్షులు కరణం హజరత్ నాయుడు దగ్గరుండి నేతాజీ నగర్ 6,7వ వీధి డౌన్ నందు హ్యాండ్ ఫాగింగ్ మిషన్ ద్వారా ఫాగింగ్ చేయించడం జరిగింది. పై కార్యక్రమంలో టిడిపి నాయకులు అనిల్, యూనిట్,కో యూనిట్ ఇన్చార్జ్ ఆనంద్, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీచట్టం పరిరక్షణకు గాంధీ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ



పలమనేరు,పెన్ పవర్,జనవరి 30,
మున్సిపాల్ ఆవరణలోని గాంధీవిగ్రహం ముందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ కార్యక్రమం సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో జరిగింది.మహాత్మా గాంధీస్ఫూర్తితో గ్రామీణ పేదలకు,రైతు, కూలీలకు అండగా ఉన్న జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడానికి నేను అందరితో కలసి పోరాడుతాను.గ్రామీణ పేదలమైన మనకు 'పని' హక్కును కల్పించిన చట్టం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం.ఈ చట్టం వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించింది.గ్రామాభివృద్ధికి తోడ్పడింది.పురుషులతో పాటు మహిళలకు సమానవేతనం ఇచ్చింది.వికలాంగులకు పనులు కల్పించింది. పని ప్రదేశాల్లో కనీస సదుపాయాలు ఏర్పాటు చేసింది. శ్రమకు గౌరవాన్ని ఇచ్చింది.వ్యవసాయాభివృద్ధికి,గ్రామాభివృద్ధికి తోడ్పడింది ఈచట్టం పేదలకు పనిహక్కును కాలరాసిన కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతున్నాను.ఈ చట్టం నుండి జాతిపిత మహాత్మాగాంధీ పేరును తొలగించడాన్ని వ్యతిరేకిస్తున్నాను.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీచట్టం పరిరక్షణకు ఉద్యమిస్తానని గాంధీ వర్ధంతి సందర్భంగా జనవరి 30వ తేదీన అందరి ఎదుట ప్రతిజ్ఞ చేస్తున్నాను అని కార్యకర్తలచే చేయించారు.ఇందులో సిపిఎం పార్టీ,శాఖ కార్యదర్శి రాజా, ప్రజానాటక మండలి కార్యదర్శి ప్రతాప్,ఐద్వా సంఘం జయంతి, ధనమ్మ,బిల్డింగ్ కార్మికులు సుధాకర్, శ్రీరామయ్య,హైదర్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# "కేంద్ర ప్రభుత్వ ద్రోహాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తాం షర్మిల రెడ్డి"


శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,జనవరి ,30 :
విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్రస్థాయి కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశానికి తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ శ్రేణులు సమావేశంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వైఎస్ షర్మిలా రెడ్డి మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజైనరేగా)ను నీరుగారుస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న 'వీబీ గ్రామ్జీ' పథకం వల్ల నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని విమర్శించారు. రాబోయే రోజుల్లో ఈ పథకానికి వ్యతిరేకంగా జిల్లాల పర్యటన కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, ఉపాధి హామీ పథక విశిష్టతను వివరించి ప్రభుత్వ ద్రోహాన్ని కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజలకు తెలియజేస్తామని తెలిపారు.
ఈ సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి,



సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బల్ల హరి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీతారామ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివశంకర్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ వైస్ ఎంపీపీ వెంకటరత్నం మృతికి ఎమ్మెల్యే నివాళులు





పలమనేరు,పెన్ పవర్,జనవరి 30,
పలమనేరు రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మాజీ వైస్ ఎంపిపి,కొలమాసన పల్లి మాజీ సర్పంచ్ వెంకటరత్నం మృతికి నియోజకవర్గ ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి నివాళు లర్పించారు.ఆ మేరకు శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మిక గుండెపోటుతో మృతి చెందిన వెంకటరత్నం భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీకి వెంకటరత్నం చేసిన సేవలు మరువలేనివని అన్నారు.నిస్వార్థ ప్రజాసేవకుడిగా మండలంలో ఆయన సేవలు చిరస్మరణీయ మని,ఓమంచి నాయకున్ని పార్టీ కోల్పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలకు గాను భౌతికకాయంపై పార్టీ జెండాను కప్పి నివాళులు తెలియజేశారు.ఇలా ఉండగా ఈరోజు పలమనేరు పట్టణంలో జరిగిన కల్తీ నెయ్యి నిరసన కార్యక్రమంలో సైతం ఆయన ఉత్సాహంగా పాల్గొని పార్టీ శ్రేణులకు ఆదర్శంగా నిలిచారని ఓ మంచి నాయకున్ని కోల్పోవడం చాలా దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. అనంతరం వారి కుటుంబీకులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ సంతాప కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెంకటమునిరెడ్డి, నాయకులు జగదీష్ నాయుడు,సెల్వరాజ్, స్వతంత్ర బాబు, మంజులమ్మ లతోపాటు కొలమాసనపల్లి పంచాయతీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయ,పెన్షనర్లకు ఇచ్చినమాట నిలబెట్టుకోవాలి




పలమనేరు,పెన్ పవర్,జనవరి 30,ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చినమాట నిలబెట్టుకోవాలని,రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పిలుపుమేరకు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు కోరుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మూడు దశల పోరాటానికి పిలుపు ఇచ్చింది.అందులో భాగంగా శుక్రవారం గంగవరం మండల తహసిల్దార్ రేఖకు మండల ఉపాధ్యాయ ఎస్టీయూ నాయకులు మెమోరాండం అందించారు.ఈసందర్భంగా 12వ వేతన సంఘం ఏర్పాటు, 30శాతం మధ్యంతర భృతి,సిపిఎస్ రద్దు, 2003 ఉపాధ్యాయులకు మెమో 57మేరకు ఓపిఎస్ అమలు, ఉపాధ్యాయుల పనిభారం తగ్గింపు మొదలగు అంశాలపై మెమొరాండం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షులు రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శి సుదర్శనాచారి,ఆర్థిక కార్యదర్శి యేసురత్నం, మహిళా నాయకులు షెహజాజి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## -: ఎస్టీయూ

శ్రీకాళహస్తి , పెన్ పవర్ , జనవరి 30 :
రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు స్టేట్ టీచర్స్ యూనియన్ ( ఎస్ టి యు) శ్రీకాళహస్తి మండల శాఖ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి తహసీల్దార్ కార్యాలయంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి వినతి పత్రం సమర్పణ కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుణశేఖర్, ప్రధాన కార్యదర్శి వి. మధు, జిల్లా అధ్యక్షులు పూడి సుధాకర్ యాదవ్, రాష్ట్ర కౌన్సిలర్ చిర్రి హరికృష్ణ యాదవ్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి గుమ్మడి మురళి, జిల్లా ఉపాధ్యక్షులు తొండు కృష్ణయ్య, శ్రీకాళహస్తి డివిజనల్ కన్వీనర్ సురగాని నాగూర్ పాల్గొన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను తహసీల్దార్ గారికి వివరించి వినతి పత్రాన్ని అందజేశారు.
అలాగే ఎస్టీయూ నాయకులు శివకుమార్, మోహన్, దామోదరం, స్టాలిన్, రమణయ్య, శ్రీనివాసులు, హరినాథ రెడ్డి, శ్రీహరి, చంద్రశేఖర్, ధన కిషోర్ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# ఐఐటి తిరుపతిలో వినూత్న సాంకేతికత పరిశీలించిన కలెక్టర్..



ఏర్పేడు: పెన్ పవర్, జనవరి 30
వ్యవసాయ రంగంలో రసాయన రహిత సాగును ప్రోత్సహించేలా ఐఐటి తిరుపతి శాస్త్రవేత్తలు రూపొందించిన ప్లాస్మా యాక్టివేటెడ్ వాటర్ సాంకేతికను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఐఏఎస్ పరిశీలించారు. శుక్రవారం ఐఐటీ లోని ప్లాస్మా ప్రాసెసింగ్ ల్యాబ్ను సందర్శించిన ఆయనకు శాస్త్రవేత్తలు ఈ నూతన ఆవిష్కరణ విశేషాలను వివరించారు. ఈ సాంకేతికత ద్వారా పర్యావరణ హితమైన ఎరువుల తయారీ మురుగునీటి పునర్వినియోగం మరియు పంటలపై వ్యాధికారక క్రిముల నియంత్రణ సాధ్యమవుతుందని పరిశోధకులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ఇదొక్క కీలక అడుగు అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ షిహబుద్దిన్ ఎం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రితీష్ గంగావార్ తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీజికి ఎంపీ వేమిరెడ్డి నివాళి



నెల్లూరు పెన్ పవర్ జనవరి 30.
సత్యం, అహింసలనే ఆయుధంగా చేసుకుని స్వాతంత్ర్యం సంపాదించిపెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ ఆదర్శప్రాయులని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని విపిఆర్ నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గాంధీజి పోరాటాల స్ఫూర్తిని నేటి యువత ముందుకు తీసుకుపోవాలన్నారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. పేదలు, గ్రామీణ ప్రజలు, అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి గాంధీజీ అని గుర్తు చేశారు. గాంధీజీ కలలు కన్న సుపరిపాలనను అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని భావించి గ్రామ స్వరాజ్యం కోసం గాంధీజీ కలలు కన్నారని, గ్రామాలలో మౌలిక వసతులు కల్పించి కూటమి ప్రభుత్వం ఆయన కలలను నిజం చేస్తోందన్నారు.



# తోపుడు బండ్లతో వీధి వ్యాపారులకు విపిఆర్ భరోసా

- 22 మంది చిరు వ్యాపారులకు విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తోపుడు బండ్లు అందజేత
- ఎంపీ వేమిరెడ్డి సహకారంతో పేదల బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్నాం
- ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



నెల్లూరు పెన్ పవర్ జనవరి 30. నిరుపేదల అభ్యున్నతి కోసం విపిఆర్ ఫౌండేషన్ పనిచేస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. శుక్రవారం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 22 మంది చిరు వ్యాపారులకు విపిఆర్ నివాసంలో తోపుడు బండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. కోవూరు నియోజకవర్గంలో నిరు పేదలు వారి కాళ్లమీద వారు నిలబడాలన్న లక్ష్యంతో తోపుడు బండ్లు అందజేస్తున్నామన్నారు. ఇప్పటివరకు చిరు వ్యాపారులు అద్దెకు బండ్లు తీసుకునేవారని, ఇక నుంచి వారికి అద్దె బాధలు తగ్గుతాయన్నారు. నిరుపేదల స్వయం ఉపాధికి ఇవి ఉపయోగపడతాయని చెప్పారు.

ఇక విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఇప్పటికే దివ్యాంగుల కోసం 1100 ట్రై సైకిళ్లు అందజేశామని, విపిఆర్ నేత్ర ద్వారా ఉదయగిరి నియోజకవర్గంలో ఇప్పటివరకు 18 వేల మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేసి 10 వేల మందికి అద్దాలు అందించామన్నారు. త్వరలోనే కోవూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి విపిఆర్ నేత్ర సేవలు అందిస్తామన్నారు. జిల్లాలో 198 విపిఆర్ అమృత ధార వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేశామని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా విపిఆర్ ఫౌండేషన్ పనిచేస్తుందని వివరించారు. తోపుడు బండ్లను చిరు వ్యాపారులు జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని సూచించారు.

# భోజన కార్మికుల సమ్మె నోటీస్



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జనవరి 30.
ఈరోజు బుచ్చిరెడ్డిపాళెం మండల విద్యాధికారి భోజన కార్మికులకు సంబంధించిన సమ్మె నోటీసు, మరియు స్కూల్ శానిటేషన్ వర్కర్ల సమ్మె నోటీసును శుక్రవారం ఇవ్వటం జరిగింది, ఫిబ్రవరి 12వ తేదీన అందరం స్కూల్ కు బంద్ పెట్టి సమ్మెలో పాల్గొంటామని, మాకు వేతనాలు పెంచాలని, మెనూ బిల్లు పెంచాలని, నెల నెల ఐదో తేదీ లోపల జీతాలు ఇవ్వాలని, పిల్లల సంఖ్య పెరిగే కొద్దీ వర్కర్లను కూడా పెంచాలని, భోజన పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటు సంస్థలకు ఇవ్వరాదని, హై స్కూల్ వారికి కూడా వేతనాలు ఇవ్వాలని స్కూల్ ఆయాలకు వేసవికాలంలో పూర్తి నెల జీతం ఇవ్వాలని, భోజన కార్మికులకు10 నెలలకు కాకుండా 12 నెలలకు జీతం ఇవ్వాలని, ఈ డిమాండ్లతో మనందరం మండలంలో 12వ తేదీన పాఠశాలలకు వెళ్లకుండా సిఐటియుగా అన్ని రంగాలతో అందరితో కలిసి మండలం లో ర్యాలీలు నిర్వహించాలని భోజన కార్మికుల యూనియన్ స్కూల్ ఆయాల యూనియన్ ఎంఇఓ గారికి అర్జీ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జునరావు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు అన్నపూర్ణమ్మ, దిల్షాద్, సునీత, ఎల్లమ్మ, గాయత్రి, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలు ప్రతి ఒక్కరికి చిరస్మరణీయం

**కావలి నియోజకవర్గం, అల్లూరు మండల కేంద్రంలోని బాపూజీ పార్క్ నందు జాతిపిత, మహాత్మా గాంధీ విగ్రహానికి శాసనమండలి సభ్యులు, టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు బీద రవిచంద్ర పూలమాల వేసి నివాళులు అర్పించారు. - టిడిపి జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర**

కావలి ఆర్ సి పెన్ పవర్ జనవరి 30 జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలు ప్రతి ఒక్కరికి చిరస్మరణీయమని, ఆయన దేశ స్వాతంత్రం కోసం చేసిన పోరాటాలు, త్యాగాలు మరువలేనివని టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర అన్నారు. శుక్రవారం మాత్మ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని అల్లూరు మండల కేంద్రంలోని బాపూజీ పార్క్ నందు జాతిపిత, మహాత్మా గాంధీ విగ్రహానికి శాసన మండల సభ్యులు, టిడిపి నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు, టిడిపి జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో, జాతి నిర్మాణంలో వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం స్థానిక టీడీపీ నేతలతో కలిసి బాపూజీ పార్క్ పరిసరాలను బీద పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీద గిరిధర్ బండి శ్రీనివాసులు , పలగాటి శ్రీనువాసులు, కృష్ణ చైతన్య , హరీష్ రెడ్డి ఆట తిరుమల , జగన్ , చైతన్య రుద్రయ్య మరియు స్థానిక మండల నేతలు పాల్గొన్నారు.



# సేవ కూడా మీ సేవలకు సలాం..

**శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ నుంచి డాక్టర్ రవి బాబుకు ఘన సన్మానం...**

**ఉత్తమ సేవారత్న పురస్కారం..-ఆకాంక్ష స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవిబాబు...**




తిరుపతి:పెన్ పవర్,జనవరి 30
పేదల సేవలో అమరత్వం సాధించిన ఆకాంక్ష స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి బాబుకు శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ జాతీయ ఉత్తమ సేవా రక్త అవార్డును ప్రధానం చేసింది పేదలకు పెన్నిధి ఆశాజ్యోతి గా విశిష్ట సేవలు అందించిన డాక్టర్ రవిబాబును ఈ అవార్డుతో సత్కరించారు. పేదల సంక్షేమం వైద్య సేవలు విద్యావకాశాల కోసం అలుపెరగని పోరాడిన డాక్టర్ రవిబాబు సేవలు ప్రజలలో ముఖ్యంగా ప్రశంసలు అందుకున్నాయి. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ డాక్టర్ రవిబాబు సేవలు దేశవ్యాప్తంగా మార్గదర్శకంగా ఉంటాయని ఇలాంటి సేవకులకు మరిన్ని అవకాశాలు కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు డాక్టర్ కోదండరామిరెడ్డి మస్తాన్ మాదాసి ప్రసాద్ బొమ్మి బాబు శ్రీ రాజరాజేశ్వరి ఆలయం నిర్వాహకులు మూర్తి స్వామి తదితరులు పాల్గొని ఆయనను అభినందించారు.

# బైక్ దొంగ అరెస్ట్..11 ద్విచక్ర వాహనాల స్వాధీనం..



రేణిగుంట: పెన్ పవర్, జనవరి(30)
రేణిగుంటలో మోటార్ సైకిళ్లు దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడు కలిసేట్టి సుబ్రహ్మణ్యం అలియాస్ మణి నీ బన్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు నుంచి 6 లక్షల రూపాయల విలువైన 11 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గత కొంతకాలంగా రేణిగుంట పరిసర ప్రాంతాల్లో వరుస బైక్ దొంగతనాలు జరుగుతుండడంతో పోలీసులు ప్రత్యేక నిగా పెట్టారు. శుక్రవారం వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమాన స్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనాల విషయం బయటపడింది నిందితుడు రద్దీప్ ప్రాంతాల్లో పార్కు చేసిన వాహనాలను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడేవాడని, గతంలో ఇతనిపై రెండు జిల్లాల్లో 46 కేసులు ఉన్నాయని డిఎస్పి వై శ్రీనివాసరావు వెల్లడించారు. నిందితుడిని రిమాండ్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ జయ చంద్ర, ఎస్సైలు ధర్మారెడ్డి, శ్రీకాంత్ పోలీస్ బృందాలను ఎస్పీ సుబ్బరాయుడు అభినందించారు.





# కావలి వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు

కావలి ఆర్ సి పెన్ పవర్ జనవరి 30
స్వాతంత్ర సమరయోధులు, జాతిపిత శ్రీ మహాత్మా గాంధీ గారి 77వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మాజీ శాసనసభ్యులు శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గారి ఆదేశాల మేరకు వారి నివాసం వద్ద గల వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు ఏర్పాటు చేయబడిన మహాత్మా గాంధీ గారి చిత్రపటానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించి, వారు దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ అహింసా వాదంతో దేశానికి స్వాతంత్రం తెచ్చి పెట్టిన మహానుభావుడు గాంధీ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసీపీ కావలి పట్టణ అధ్యక్షులు శ్రీ కేతిరెడ్డి శివ కుమార్ రెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు,కావలి రూరల్ వైసీపీ అధ్యక్షులు వాయిల తిరుపతి, కనపర్తి రాజశేఖర్, కుందుర్తి కామయ్య, కలికి శ్రీనివాసులురెడ్డి, గుడ్లూరు మాల్యాద్రి , చిన్న పుల్లయ్య, టీచర్ కృష్ణారెడ్డి, ఓఎన్జిసి కృష్ణారెడ్డి, దయాకర్ రెడ్డి, రేమాల గోవిందరెడ్డి ,నాగాచారి, పరుసు మాల్యాద్రి, కుందుర్తి శ్రీనివాసులు, ఆర్కే. కృష్ణారెడ్డి, వాయిల రాధాకృష్ణ, పామంజి రవిబాబు, గంగంగారి గిరి, ప్రళయకావేరి రాంబాబు, కోడూరి గోవిందు, పామంజి శ్యామ్, అక్కిలిగుంట మాల్యాద్రి , రజనీకాంత్, శ్రీనివాసులు రెడ్డి, చిరంజీవి రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, కోదండం, వెంగళశెట్టి కళ్యాణి, పేరం నాగరాజు, షేక్ పార్థు, తదితరులు పాల్గొన్నారు

# బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని రామకృష్ణ నగర్‌లో మెరుపు దాడులు చేసిన ఏసీబీ అధికారులు

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జనవరి 30.దగదర్తి ఎమ్మార్వో బాలకృష్ణ పై ఏసీబీ దాడులు చేస్తున్న విషయం తెలిసిందే
బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని రామకృష్ణ నగర్ లో నివసిస్తున్న ఆయన తమ్ముడు పాల పెంచల బాబు ఇంటిలోనూ సోదాలు నిర్వహించిన ఎసిబిపెంచల బాబు ఇంటిలో పలు రికార్డులను, డాక్యుమెంట్లను పరిశీలిస్తున్న ఏసీబీ అధికారులు



01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం





## కావాలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ జనవరి 30
కావలి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని, నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చూపుతానని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కావలి పట్టణంలోని 29వ వార్డులో ఇంటింటికి ఎమ్మెల్యే కార్యక్రమం "సమస్య మీది పరిష్కారం నాది" నినాదంతో జరిగిన కార్యక్రమలో పాల్గొన్నారు.
అధికారులు, కూటమి పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి
ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.
రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం సమస్యలపై ప్రజలతో చర్చించారు.సంబంధిత అధికారులకు తక్షణ సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు...ప్రజల వద్దకే వెళ్లి పాలన అందించాలని అధికారులకు సూచించారు.29వ వార్డు అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు ప్రకటించారు. ఈ నిధులను 29 వార్డులో వసతుల అభివృద్ధికి వినియోగించు కోవాలని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ఉండదని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే చొరవపై హర్షం వ్యక్తం చేసిన వార్డు ప్రజలు,నాయకులు.. కావలి పట్టణ అభివృద్ధిపై నిరంతరం తాను సాయ శక్తుల కృషి చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు

